నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,29 అక్టోబర్ 2024

సప్తగిరి ప్రిమ్స్ హేచరీస్‌ను సందర్శించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన బి ఎస్సీ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ విద్యార్థులు కోనపాపపేటలో గల సప్తగిరి ప్రిమ్స్ హేచరీస్ సందర్శించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులు తమ క్షేత్ర సందర్శనలలో భాగంగా సముద్ర నీటిని అల్ట్రా ఫిల్టరేషన్ ద్వారా శుద్ధి చేసే విధానము, తల్లి రొయ్యల బ్రీడింగ్ టెక్నాలజీ, ఫీడింగ్, ఇన్డోర్ అండ్ అవుట్ డోర్ ఆల్గే పెంపక విధానము అలాగే పోస్ట్ లార్వే ప్యాకింగ్ విధానాన్ని అక్కడి సూపర్వైజర్, టెక్నికల్ సిబ్బంది సాయినాథ్ రెడ్డి,నర్సిరెడ్డి విద్యార్థులకు వివరించారు. హేచరీ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరావు , మార్కెటింగ్ మేనేజర్ జి. రాజకుమార్ మరియు హేచరీ మేనేజింగ్ పార్టనర్ పల్లా రెడ్డి విద్యార్థులకు ఈ రంగంలో మెలకువలను, అభివృద్ధి మార్గాలను తెలిపారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన సప్తగిరి హెడ్ శ్రీ సత్యనారాయ రెడ్డికి ఫిషరీస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె నరసింహమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహమ్మద్ అలీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌తో సామర్థ్యాల మెరుగుదలకు దోహదం

– జెఎన్టీయుకె, టెక్నికల్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌పై విసి సమీక్ష

కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ & టెక్నాలజీ ఇంటిగ్రేషన్ ద్వారా అకడమిక్ ఎక్స్‌లెన్స్‌ను అభివృద్ధి చేసేందుకు గాను జెఎన్‌టియుకె మరియు మలేషియా దేశం మెలాకాలోని యూనివర్శిటీ టెక్నికల్ మలేషియాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సాంకేతికత & నాయకత్వంపై కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బందితో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ సమీక్ష నిర్వహించి వారిని అభినందించారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ పర్యటన ద్వారా ముఖ్యంగా రాబోయే సాంకేతిక నైపుణ్యాలు,నాయకత్వ సాధనాలతో అధ్యాపకుల అకడమిక్ ఎక్స్‌లెన్స్‌ను అభివృద్ధి చేయవచ్చునన్నారు.ఈ వర్క్‌షాప్ ద్వారా అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది తమ విభాగాలలో ఏకీకరణ పెంచడానికి, వారి సామర్థ్యాలను మెరుగుపర్చడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం జెఎన్‌టియుకె యొక్క విద్యా సంస్కరణలను మెరుగుపర్చడంతో పాటు ఇంజనీరింగ్ విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అప్లికేషన్‌లతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడంలో విశ్వవిద్యాలయాన్ని అగ్రగామిగా నిలుపుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. యూనివర్శిటీ టెక్నికల్ మలేషియాలోని ఉత్తమ పద్ధతులను జెఎన్‌టియుకె యూనివర్శిటీతో పాటు ఉన్నత విద్యాసంస్థలలో ప్రవేశపెట్టడం ద్వారా యూనివర్శిటీని, రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రస్తుత సాంకేతిక రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషిస్తుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యూనివర్శిటీను ప్రారంభించేందుకు తగిన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు గాను మొదటి దశలో టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, పరిమ్రశలకు చెందిన నిపుణులను కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌నకు పంపించడం జరిగిందని, రెండవ దశలో ఐటి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సిబ్బందిని పంపించడం జరుగుతుందన్నారు.ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న టీచింగ్&నాన్ టీచింగ్ సిబ్బంది మాట్లాడుతూ టీచింగ్ మెథడాలజీ, వినూత్న బోధనా సాధనాలు మరియు ఆధునిక సాంకేతికతలను, పరిపాలనా సంస్కరణలను మలేషియాలోని యూనివర్శిటీ టెక్నికల్ మలేషియా విద్య మరియు పరిపాలనా విభాగాలలో పకడ్బందీగా నిర్వహిస్తుందన్నారు.

అత్యుత్తమ అభ్యాసాలపై అవగాహన కల్పించడం ద్వారా అధ్యాపకులకు సహకార వాతావరణాన్ని మెరుగుపర్చడంతో పాటు విద్యా విధానంలో ఆధునిక సాంకేతికతలు, తాజా పోకడలను తెలుసుకునేందుకు వీలు కలిగిందన్నారు. ముఖ్యంగా నాయకత్వ లక్షణాలు, సమన్వయం, సమస్యలను పరిష్కరించడం, నూతన అంశాలను స్వీకరించడం, హౌస్ కీపింగ్, మౌలిక సదుపాయాలు కల్పించడంలో చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు,యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ.ఎం.స్వరూపారాణి, ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, యూనివర్శిటీ లైబ్రేరియన్ డా.బి.ఆర్.దొర స్వామినాయక్,యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్ కుమార్, జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ జి.జోగారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ హెచ్ఆర్.నాగేశ్వరరావు, టైపిస్ట్ శ్రీ ఆర్.సత్యనారాయణరావులు పాల్గొనగా ఎఫ్‌యుఆర్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ.ఏ.స్వర్ణకుమారి, ఎస్ఎంఎస్ డైరెక్టర్ ప్రొ.ఏ.కృష్ణమోహన్, ఎస్సీ & ఎస్టీ సెల్ లైజనింగ్ ఆఫీసర్ శ్రీ ఎం.కుమారస్వామి, యుసిఇఎన్ ప్రిన్సిపాల్ ప్రొ.సిహెచ్.శ్రీనివాసరావు, యుసిఇఎన్ వైస్ ప్రిన్సిపాల్ డా.వైఎస్.కిషోర్‌బాబు, ఫారన్ యూనివర్శిటీ రిలేషన్స్ (ఎఫ్‌యుఆర్) అడ్వయిజర్ షేక్ సులేమాన్, పేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్సెస్ ఎండి శ్రీధర్, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, విఎస్ఎం ఇంజనీరింగ్ కాలేజీ, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ, వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీల నుండి అధ్యాపకులు, సోలమన్ ఇంటర్నేషనల్‌కంపెనీ ప్రతినిధులు అన్‌లైన్‌లో హాజరయ్యారు.

అక్రమంగా మందుగుండు సామాన్లు నిల్వలపై పోలీసుల నిఘా

కొవ్వూరు మేజర్‌న్యూస్ : కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దీపావళి సందర్భంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా అనుమతి లేకుండా బాణ సంచా/టపాసులను ఇళ్లల్లో, షాపులలో, జన సముదాయాల మధ్య గోడౌన్‌లలో అనుమతి లేకుండా నిల్వలు చేసిన లేదా లైసెన్సు లేకుండా అనధికార విక్రయాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ సీఐ పి.విశ్వం ఒక ప్రకటనలో తెలిపారు. బాణాసంచా విక్రయించే దుకాణదారులు పోలీసులు సూచించిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించాలన్నారు. లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి విక్రయించే ప్రదేశాల్లో ఫైర్ సేఫ్టీ కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎవరైనా లైసెన్స్ లేకుండా దీపావళి సామాగ్రిని విక్రయించిన చట్టాన్ని గౌరవించకుండా ఉల్లంఘించిన అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూసమస్యలు పరిష్కారం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి సత్వర పరిష్కారం లభిస్తుందని ఆత్రేయపురం తాసిల్దార్ టి.రాజేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మెర్లపాలెం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ మెర్ల రాము అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సర్వేయర్‌ల బృందం రైతుల నుంచి వివిధ భూ సమస్యల పరిష్కారానికి 50 అర్జీలు స్వీకరించారు. వాటిని నవంబర్ 12వ తేదీ నాటికి పరిష్కరించేందుకు రెవెన్యూ సిబ్బంది కృషి చేయనున్నారు. జిల్లా కలక్టర్ వారి ఆదేశాల మేరకు, తహశీల్దార్ టి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో రెవెన్యూ సిబ్బంది మరియు సర్వేయర్లు పాల్గొన్నారు.

10వ తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి జిల్లాపరిషత్ హై స్కూల్ నందు2024 మార్చిలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. సోమవారంస్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పాఠశాల హెచ్ఎం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పి ఎం సి వైస్ చైర్మన్ ఎం. వెంకటరమణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. 1992లో పాఠశాలలోపదవ తరగతి చదివినపూర్వ విద్యార్థులుచే ,పాఠశాలలో 2024లో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. 1992 విద్యార్థులు కొంపెళ్ళ శ్రీనివాస శర్మ, భోజనపల్లినాగేశ్వరరావు, చిన్ని రాంబాబు,ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.ప్రథమ ఉత్తమ విద్యార్థితో లాటి జ్యోతి..532మార్కులు,ద్వితీయ ఉత్తమ విద్యార్థి అయినవిల్లి ఆనంద్.527మార్కులు,తృతీయ ఉత్తమ విద్యార్థి మన్నేపల్లి స్నేహలత.524మార్కులు,చతుర్థ ఉత్తమ విద్యార్థి అపూర్వ సుప్రియ. 517మార్కులు సాధించారు.అలానే సబ్జెక్టులు వారిగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందచేయడం జరిగింది.

రాజవొమ్మంగి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సలోమిని సస్పెండ్

– ఐటిడిఏ పిఓ సింహాచలం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎల్ సలోమినిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు రంపచోడవరం ఐటిడిఏ పిఓ కట్టా సింహాచలం తెలిపారు. ఈ నెల 24న కళాశాలలో 1700 కేజీలు బియ్యం, 10 కేజీల చింతపండుఅక్రమంగా లెక్చరర్ల కోటర్ లో ప్రిన్సిపల్ సలోమిని దాసి ఉంచినట్లు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి విచారణలో వెల్లడైన విషయం పాఠకులకు విధితమే. అలానే బియ్యం అక్రమంగానిల్వ చేయడమే కాకుండావిద్యార్థులతో బియ్యం బస్తాలు మొయించినందుకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం ప్రాజెక్ట్ అధికారి వారి ఛాంబర్లో పిఓ మాట్లాడుతూ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో ఈనెల 24 న కళాశాలలో అక్రముగా నిల్వ చేసిన బియ్యం విషయం వెలుగులోకి వచ్చినందున దీనిపై గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతిని ప్రాథమిక విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగిందని, అలానేఈ నివేదిక ఆధారంగా, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకుకళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ బియ్యం అక్రమ నిల్వ ఉంచినందుకు ప్రిన్సిపాల్ కుసహకరించిన సిబ్బంది పై పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదికను 10 రోజులలోగా సమర్పించే విధంగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజును విచారణ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.. విచారణలో రుజువైతే బియ్యం అక్రమ నిల్వకు సహకరించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయన హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాద్యులుపై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక్ ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ఐ టి డి ఏ పి ఓ, జిల్లా కలెక్టర్లను కోరారు.

అర్జీలను అత్యంత నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలను అత్యంత నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పీడీ ఎన్.వి.వి.సత్యనారాయణ, సిపిఓ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, డీపీఎం, ఎస్‌డిసీ లావణ్యలతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, ఫించను, బియ్యం కార్డులు మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, కేఎస్ఈజెడ్ భూమి ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు, వైద్య ఆరోగ్యం, ఆరోగ్య శ్రీ సేవలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి అంశాలకు చెందిన 428 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోపు అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్ పోటీలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని విజయం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థిని పి.సాయి తన్మయ్ బి.వి.రాజు కళాశాలలో నిర్వహించిన రైఫిల్ షూటింగ్ మహిళ విభాగంలో విజయం సాధించినదని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదిత్య పి.జి. మరియు డిగ్రీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్.నాయుడు మాట్లాడుతూ క్రీడలు యువతను ఉత్సాహంగా ఉంచుతాయని, మానసికంగా, శరీరకంగా దృఢత్వాన్ని సాధించేందుకు ఉపయోగపడతాయని, చాలా ఉద్యోగాలలో క్రీడలకు ప్రత్యేక రిజర్వేషన్లు ప్రభుత్వాలు కలిపిస్తున్నాయనీ, అందువలన విద్యార్థి దశ నుండీ క్రీడలలో నైపుణ్యాన్ని సంపాదించుకోవాలనీ తెలుపుతూ, బంగారు పతాకం సాధించి నేషనల్‌కి ఎంపికయైన విద్యార్థినిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని చాలా దృఢంగా ఉంటారని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించుకునేలా వారికి శిక్షణ ఇవ్వాలని, ఈ విజయం కళాశాలలోని మిగతా విద్యార్థినిలకు ఆదర్శప్రాయంగా ఉంటుందని తెలిపారు. మన కళాశాల విద్యార్థిని పి.సాయి తన్మయి పంజాబ్ యూనివర్శిటి, ఛండీఘర్ నేషనల్ కి ఎంపికయైన విద్యార్థినిని ప్రశంసిస్తూ ఆధార్శప్రాయంగా ఉండాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం రైఫిల్ షూటింగ్ అనే ఆటను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, అటువంటి రైఫిల్ షూటింగ్ ఆటలలో ఆదిత్య మహిళా కళాశాల విద్యార్థిని విజయం సాధించడం గర్వించదగ్గ విషయం అని తెలిపారు.ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థిని నేతృత్వం వహించిన వ్యాయమ ఉపాధ్యాయురాలు ఎన్.సత్యవతిని, పి.సాయి తన్మయిని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ, వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మరియు అధ్యాపకులు అభినందించారు.

మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ వివిధ సమస్యలపై సుమారు 75 వినతులు వచ్చాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గిరిజన కులాలకు గ్రామ సభలు తీర్మానాలతో కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో లొంగిపోయిన మాజీ నక్సలైట్లకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఐదు ఎకరాల భూమి మంజూరు చేయాలని ఆదివాసీ చైతన్య వేదిక సంఘం అధ్యక్షులు వెదుళ్ళ లచ్చిరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు దరఖాస్తు సమర్పించారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో వాల్మీకి కులస్తులకు గతంలో ఇచ్చిన వాల్మీకి సర్టిఫికెట్లు ఆన్లైన్లో కనిపించడం లేదని, అదేవిధంగా మిగతా గిరిజన తెగల అందరికీ కుల ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్లో ఉన్నాయని, వాల్మీకి కులధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వాల్మీకి కులానికి సంబంధించిన విద్యార్థులు, యువత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన ప్రభుత్వ పథకాలు పొందడంలో తీవ్ర నష్టం కలుగుతుందని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్లె చిన్న నారాయణరావు, యం.పాల్‌బాబు దరఖాస్తు సమర్పించగా సంబంధిత అధికారులతో సబ్ కలెక్టర్ సంప్రదించి సమస్య పరిష్కరించడం జరిగింది. సమస్య పరిష్కరించి నందుకు ప్రాజెక్ట్ అధికారికి, సబ్ కలెక్టర్‌కు జిల్లా వాల్మీకి సంఘం తరపున కృతజ్ఞతలు జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్లె చిన్న నారాయణరావు, యం.పాల్ బాబు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. వై.రామవరం మండలంలోని గిరిజన రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేయాలని, ధారగడ్డ, గుర్తేడు, పాతకోట, కానివాడ, బొడ్డగండి పంచాయితీలకు సంబంధించిన రహదారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఎంపీపీ కె. ఆనంద్, జడ్పిటిసి కె. వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని బొడ్డగండి పంచాయతీ పరిధిలోని 12 గ్రామాలకు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా మంగంపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆసుపత్రి) నూతన భవన పనులు మధ్యలోనే ఆగిపోయాయని వెంటనే ఆసుపత్రి భవన పనులు పూర్తిచేయాలని సారంకోట అబ్బాయి రెడ్డి, కోండ్ల శివశంకర్ రెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డిఎల్‌పిఓ రఘునందన్, వెలుగు ఏపిడి డేగలయ్య, డీఈవో వై.మల్లేశ్వరరావు, డాక్టర్ వెంకట ఇందిర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, రవికుమార్, సుబ్బయ్య, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో జయంతి, సిడిపిఓ సంధ్యారాణి,డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్, స్వామి, త్రిమూర్తులు, రవీంద్రబాబు, పిహెచ్ఓ చిట్టిబాబు, పిఏఓ ఎల్.రాంబాబు, ఏడిఏ కె.సావిత్రి, ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాస రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, డిడి ఆఫీస్ సూపరింటెండెంట్ బి.కిషోర్, ఏఈ దొరబాబు, లీగల్ సెల్ న్యాయవాది సత్యనారాయణ పాల్గొన్నారు.

108లో ప్రసవం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామానికి చెందిన మహిళ యడ్ల ఉమమహేశ్వరి సోమవారం 108లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవ నొప్పులు అధికం కావడంతో 108 అంబులెన్సు కాల్ చేయగా ఆత్రేయపురం 108 సిబంది ఆమెను హాస్పిటల్ కి తీసుకొని వెళ్తున్న సమయంలో పురిటి నొప్పులు అధికమయ్యేయి. అంబులెన్సు టెక్నీషియన్ నాగబత్తుల రవి శేఖర్ డెలివరీ కండక్టు చేయగా ఆడబిడ్డకి జన్మించింది. మెరుగైన వైద్య కోసం రాజమండ్రి హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళగా తల్లి బిడ్డా క్షేమంగా ఉన్నారు. ఈ సంఘటలో ఆత్రేయపురం 108 సిబంది ఈ.ఎం.టి. నాగబతుల రవి శేఖర్, పైలట్ డి.ఆనంద్ రావు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరం పరిష్కరించాలి

– డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ భావన

కాకినాడ,మేజర్‌న్యూస్ : డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని కమిషనర్ భావన నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 18 మంది ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన ఐఏఎస్ నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. డ్రెయిన్లు ఆక్రమించి నిర్మాణాలు, ప్రైవేటు స్థలాల్లో ఆక్రమణలు, శానిటేషన్ మెరుగుపర చాలని.. ఇలా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలాపలు సమస్యలపై సుమారు 50వరకు అర్జీలుఅందాయి.

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు.పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపర చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, ఏసీపీ నాగశాస్త్రులు, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఏడీహెచ్ సిరిల్ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి మండల పరిషత్ సమావేశపు హాలు నందు పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో యాదగిరిశ్వరరావు రివ్యూ సమావేశం నిర్వహించారు. గత వారం బయోమెట్రిక్ /ఆన్లైన్ అటెండన్స్, ఈ సర్వసెస్ రెమ్మిత్తెన్స్, శానిటేషన్ కు సంబందించిన వివరాలు, ఎస్ డబ్ల్యూ పి సిషెడ్ నిర్వహణ, వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్ రిపోర్ట్,ట్యాంక్ దగ్గర రిజిస్టర్స్ నిర్వహించు రిపోర్ట్, ఆన్లైన్ క్లోరినేషన్ రిపోర్ట్స్, క్లాప్ మిత్ర, షెడ్ మిత్ర వివరాలు, గత ప్రభుత్వంలో పింఛన్లుకు సంబందించి అప్లోడ్ చేసి ఇంకను పింఛన్లు శాంక్షన్ అవ్వని పేర్లు, అర్హత ఉండి కరంటు బిల్లు ఎక్కువ, భూమి ఎక్కువ ఉండడం, హౌసింగ్ మాపింగ్ వంటి కారణా లు ఉన్న పేర్లు, ఆధార్ లేని పేర్లు లిస్టు, ఇతర రిపోర్ట్ లు తో రివ్యూ మీటింగ్ కు హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

శ్రీ కోదండ సీతారామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం బొర్నగూడెం గ్రామంలో గ్రామస్థులు నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ సీతారామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు వనవాసి ధర్మ రక్షా సమితి కె.సాంబమూర్తి, భాస్కర మణి, గ్రామస్థులు, ఆలయ కమిటీ, విశ్వహిందూపరిషత్ జిల్లా/ మండల ప్రఖండ్ కార్యవర్గం, వనవాసి ధర్మరక్షా సమితి కార్యవర్గం, సమరత సేవా ఫౌండేషన్ కార్యవర్గం పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు, విశ్వహిందూ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సంయుక్తంగా భారీ అన్నసమారాధన చేసారు. ఈ సందర్భంగా గుడ్లఅంక శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణకర్తను, అడబాల రమణ, గ్రామస్తులను, దాతలను, ధార్మిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ధార్మిక సంస్థలను, ప్రశంసిస్తూ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆటిజం ఉత్పత్తులను ప్రోత్సహించాలి - సునీత

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆటిజం పిల్లలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిందిగా ఆసరా సెంటర్ ఫర్ ఆటిజం వ్యవస్థాపకురాలు సునీత విజ్ఞప్తి చేశారు. ఆటిజం పిల్లలు రూపొందించిన దీపావళి ఉత్పత్తుల ప్రదర్శనను ప్రముఖ ఇంజనీర్ ఎస్.ఎస్.బలరాం స్థానిక ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్‌లో నున్న ఆనంద హాస్పిటల్ ప్రాంగణంలోని ఆర్టిజం సెంటర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఈ పిల్లలకి ఒకేషనల్ శిక్షణ ఎంతో అవసరమని దీనిపై పేరెంట్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద పిల్లలను ఇంట్లో ఉంచకుండా ప్రతిరోజు కొంత సమయం బయట ప్రపంచాన్ని చూపించే విధంగా తీసుకు వెళ్లాలని కోరారు. మానసికంగా వారిలో ఆనందం కలిగించే విధంగా పేరెంట్స్ ప్రత్యేక విషయాలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందరి పిల్లలు ఇలాగే మీరు ఉండరని వీరి ప్రపంచమే వేరుగా ఉంటుందని అయినప్పటికీ వీరి పేరెంట్స్‌కి మోటివేషన్ సెంటర్ నిర్వహిస్తున్నామన్నా.తమ సెంటర్లో పిల్లలు కేవలం 3 నుండి 5 గంటల పాటు ఉంటారని మిగిలిన సమయాల్లో వారి వారి ఇంట్లో ఏదో విధంగా వారిచేత చిన్న చిన్న పనులను చేయిస్తూ ఆలోచన మరియు జ్ఞాపకశక్తి పెంచే విధంగా కృషి సూచించారు. పిల్లలు తయారు చేసిన దీపావళి వస్తువులు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని వాటిని కొనుగోలు చేయడం ద్వారా వీరి శ్రమ మరియు కృషిని ప్రోత్సహించినవారు

అవుతామన్నారు. ఈ రంగంలో ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని ప్రభుత్వం కూడా ఇటువంటి కేటగిరీలో ఉన్న పిల్లలకు ప్రత్యేక బోధనా సదుపాయాలను కల్పించాల్సిందిగా ఎన్నటినుండో విజ్ఞప్తి చేస్తున్నామని ఆమె గుర్తు చేశారు.

వీరందరికీ స్పెషల్ ఎడ్యుకేషన్ ఎంతో అవసరమన్నారు. ఆటిజం పిల్లలు పనిచేస్తూ ఆనందాన్ని పొందే విధంగా ప్రతి పేరెంటు శ్రద్ధ కనపరచాల్సిన అవసరం ఉంది అన్నారు. వీరందరి చేత మరిన్ని ఉత్పత్తులను తయారు చేయడానికి అవసరమైన పరికరాలు దిగుమతి చేసుకుంటున్నామని ఆమె చెప్పారు. ఈ ప్రదర్శన ఈనెల 30 సాయంత్రం 8 గంటల వరకు ఉంటుందని వివరించారు. ఈ పిల్లలు వస్తువులను తయారు చేసే సమయంలో పేరెంట్స్ గా తమ సహాయ సహకారాన్ని కూడా అందించడం జరిగిందని, వారి ఏకాగ్రతతో చేసిన వస్తువులు చూపరులను ఆకట్టుకునే విధంగానూ పర్యావరణ హితంగానూ ఉందన్నారు.ఇతర వివరాలకోసం 92466 44749, 98482 29911లో సంప్రదించవచ్చన్నారు.

ఇంజనీర్ బలరాం మాట్లాడుతూ ఇటువంటి పిల్లల కోసం ప్రత్యేక సెంటర్ ను నిర్వహిస్తున్నారని వాటిలో బోధనతో పాటు పరిసరాలలో ఏ విధంగా నడుచుకోవాలో అన్న అంశంపై కూడా వివరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ ఇంజనీర్ నిహారిక (విశాఖపట్నం), అరవింద్, ఎం.నవీన్‌తో పాటు పలువురు పేరెంట్స్ కూడా పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల నాటికి కొవ్వూరు మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా దిద్దేందుకు చర్యలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : గోదావరి పుష్కరాల నాటికి కొవ్వూరు మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి అధికారులు కౌన్సిల్ సంయుక్తంగా పనిచేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ భావన రత్న కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పుష్కరాల నాటికి అన్ని రోడ్లు సిసి రోడ్లుగా నిర్మించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పట్టణంలోని పలు సమస్యలను కౌన్సిల్ సభ్యులు సమావేశంలో చర్చించారు. కౌన్సిలర్లు సూరపనేని చిన్ని, కంటమణి రమేష్ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ కౌన్సిలర్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో దేవదయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు జి సత్య వరప్రసాద్ పర్యవేక్షణలో అక్టోబర్ 29వ తేదీ సోమవారం స్వామివారి హుండీలు లెక్కింపు జరుపగా 32 రోజులకు గాను ప్రధాన హుండీల ద్వారా రూ 2,53,517లు అన్నదాన హుండీ ద్వారా రూ 5,073 లు మొత్తం రూ 2,58,590 లు ఆదాయం సమకూరినది అనే ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ లెక్కింపులో విదేశీ కరెన్సీ, వెండి, బంగారము వచ్చి ఉండలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు గ్రామస్తులు, భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

ఖండవల్లి పశువైద్యశాల వద్ద ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం

పెరవలి, మేజర్ న్యూస్ : రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 29వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి ఖండవల్లి గ్రామంలోని పశు వైద్యశాల వద్ద ఉచిత గర్భకోశం చికిత్సా శిబిరం నిర్వహించబడును అని ఖండవల్లి పశు వైద్యశాఖ అధికారిని డాక్టర్ సల్మా తెలియజేశారు. ఈ శిబిరంలో అనారోగ్య పశువులకు చికిత్స, గర్భకోశ వ్యాధులకు చికిత్స, ఎదకు రాని పశువులకు మందులు, దూడలకు నట్టల నివారణకు మందులు, పశువులకు మినరల్ మిక్చర్స్ మరియు మందులు ఇవ్వబడును. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఖండవల్లి పశువైద్యాధికారి డాక్టర్ సల్మా తెలియజేసారు.

'అక్రమ బియ్యం' వ్యవహారంలో.. గురుకుల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ బియ్యం నిల్వలు వ్యవహారంలో రాజవొమ్మంగి గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసినట్లు రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం సోమవారం తెలిపారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో అక్రమంగా బియ్యం నిల్వ చేయడం, అదేవిధంగా విద్యార్థులతో బియ్యం బస్తాలు మొయించినందుకు ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు కళాశాల ప్రిన్సిపాల్ యల్.సలోమి ని విధులు నుండి సస్పెండ్ చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో ఈనెల 24వ తేదీన కళాశాలలో అక్రమంగా నిల్వ చేసిన బియ్యం విషయం వెలుగులోకి వచ్చినందున దీనిపై గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతిని ప్రాథమిక విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగిందన్నారు. విచారణ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ యల్.సలోమి ని విధులు నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కాగా బియ్యం అక్రమ నిల్వ ఉంచినందుకు, అందుకు సహకరించిన సిబ్బందిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదికను 10 రోజులలోపు సమర్పించే విధంగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజ్ ను విచారణ అధికారిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. విచారణలో అక్రమాలు రుజువైతే బియ్యం అక్రమ నిల్వకు సహకరించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయన తెలిపారు.

చింతూరు ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన చైతన్య కళ్యాణ్

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు ఎంపీడీవో గా చైతన్య కళ్యాణ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఐ.పోలవరంలో ఆరు నెలలు పనిచేశారు. చింతూరు ఎంపీడీవోగా పనిచేసిన రవిబాబు తిరువూరు ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. రవి బాబు బదిలీ అయిన అనంతరం మోతుగూడెం గ్రామపంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న గుంపులపల్లి మోహన్ ఈఓఆర్‌డి గా కొన్ని రోజులపాటు చింతూరు ఎంపీడీవోగా వ్యవహరించారు.

పొలంబడి క్షేత్ర దినోత్సవం

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో ఖరీఫ్ 2024 పంట కాలంలో 14 వారాలపాటు రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి చివరి వారం క్షేత్ర దినోత్సవంలో పంట కోత ప్రయోగం చేసి దిగుబడి వివరాలను గూర్చి తెలిపి పెట్టుబడులు తగ్గడం ద్వారా రైతుకు నికరంగా 10,000/- లాభం వచ్చింది అని తెలపడం జరిగింది. ఈ సమావేశంను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి పొలంబడి నందు ఇప్పటివరకు చేసిన కార్యక్రమాల గూర్చి రైతులకు తెలిపారు. అనంతరం పొలంబడి కొలాబరేటర్ గోగుల లక్ష్మినారాయణ తాను నేర్చుకున్న సాంకేతిక విజ్ఞానాన్ని గూర్చి ఇతర రైతులతో అనుభవాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ప్రకృతివ్యవసాయంపై ఉన్న ఆశక్తి గూర్చి వివరిస్తూ ఈ పొలంబడి కార్యక్రమం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత చేరువ చేసినందుకు వ్యవసాయ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పొలంబడి నందు సూచనలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.అలాగే పొలంబడిలో ఉత్తమ రైతులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సన్మాన గ్రహీతలు గోగుల లక్ష్మినారాయణ సంగన ప్రభూజీ,చిలకమర్తి ఆదినారాయణ,అడ్డాల త్రిమూర్తులు, రంధి లక్ష్మయ్య, అల్లం బ్రహ్మం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ డిడిఎ జిల్లా వనరుల కేంద్రం పెద్దాపురం బి.హరి, ఏడిఏ వై.వి గంగాధర్ , ఎఫ్‌టిసిఏఓ శ్రీ డి.సంజీవ్ కుమార్ గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు గారు, వైస్ ఎంపీపీ సాదే లోవరాజు, గ్రామ నాయకులు ధనేకుల వీరభద్రరావు, బచ్చల శివ సాగి వెంకటరమణ గ్రామ పెద్దలు, వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

సంస్థల కోసం సమగ్రత ప్రతిజ్ఞ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : అవినీతికి సంబంధించిన సందర్భాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు అన్నారు. సోమవారం కార్యాలయ సమావేశ మందిరంలో విజిలెన్స్ డే పురస్కరించుకొని జిల్లా అధికారులతో సంస్థల కోసం సమగ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడంలో అన్ని అంశాలలో సమగ్రత, పారదర్శకత మరియు సుపరిపాలన యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడంలో మనమందరం ముందుండి నాయకత్వం వహిద్దామన్నారు. నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహిస్తూ, నిజాయితీ మరియు సమగ్రత యొక్క సంస్కృతిని పెంపొందించుకుందామన్నారు. లంచాలకూ తావు లేకుండా పారదర్శకత, జవాబుదారీతనం మరియు న్యాయబద్ధత ఆధారంగా మంచి కార్పొరేట్ పాలనకు కట్టుబడి ఉంటామన్నారు.. వ్యాపార నిర్వహణలో సంబంధిత చట్టాలు, నియమాలు మరియు సమ్మతి విధానాలకు కట్టుబడటం, మా ఉద్యోగులకు చట్టాలు, నిబంధనలు, మొదలగు వాటి గురించి అవగాహన కల్పిద్దామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ తామరాల సీతారామమూర్తి , పర్యాటకశాఖ ఆర్డి స్వామి నాయుడు వివిధ జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బదిలీ అయిన పోలీసులకు సాదర వీడ్కోలు

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : సమాజం వేగంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో నేర ప్రవృత్తి కూడా భిన్న రూపాల్లో పెరుగుతూ ఉన్నదని పోలీసులపై దాడులు కు కూడా దిగుతున్నారని దాన్ని అరికట్టాల్సిన పోలీసు సిబ్బంది నిరంతరము అప్రమత్తంగా ఉంటూ బాధ్యతలు నిర్వహించి శాంతి భద్రతలను కాపాడాలని వ్యక్తిగత భద్రతను కూడా చూసుకోవాలని ధవలేశ్వరం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి గణేష్ సహచర సిబ్బందికి ఉద్బోధించారు. తన స్టేషన్ నుండి సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయి వెళుతున్న సుమారు 15 మందికి సాదర వీడ్కోలు పలికి వారి సేవలను కొనియాడారు . ఈ సందర్భంగా విధి నిర్వహణలో పోలీసులకు పలు సూచనలు చేశారు కుటుంబాలకు అనుబంధాలకు దూరమై కేవలం వృత్తికి అంకితమైన పోలీసు జీవితాలపై చక్కగా ప్రసంగించిస్తూ ప్రశంసించారు శాంతి భద్రతలను కాపాడటంలో రాజీ పడకూడదన్నారు బదిలీ అయి వెళుతున్న సిబ్బంది మాట్లాడుతూ రోజుకు 16 గంటలకు పైగా కలిసి పని చేసే సహచర సిబ్బందే తమ కుటుంబమని ప్రతి వారితోను వ్యక్తిగత బంధాలను కలిగి ఉన్నామని స్టేషన్ ను విడిచి వెళ్లడం బాధాకరంగా ఉందని మాట్లాడారు. మరి ముఖ్యంగా ఇన్స్పెక్టర్ గణేష్ సమర్థవంతమైన అధికారి అని డ్యూటీ పట్ల అంకితభావము తో పాటు మానవత్వము నైతిక విలువలు ఆయనలో మెండుగా ఉన్నాయని సిబ్బందిని ఎంతో ప్రేమ ఆప్యాయతలతో నడిపిస్తున్నారని ఆయన కింద పనిచేయడం ఎంతో స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. ఆదివారం రాత్రి బాగా పొద్దు పోయాక మీడియా సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్సై హరిబాబు అధ్యక్షత వహించి నడిపించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సిబ్బందిని శాలువా కప్పి పూలదండలు వేసి స్వీట్లు నూతన వస్త్రాలను సిఐ బహుకరించారు. ఇలా ఉండగా ఒకేసారి 15 మంది బదిలీ కాగా వారి స్థానంలో ఇప్పటికే పదిమందికి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పోస్టింగ్ లు ఇవ్వగా మిగిలినవి త్వరలోనే భర్తీకానున్నట్లు తెలుస్తుంది.

డోమెస్టిక్ సిలిండర్ల అక్రమ నిల్వపై విజిలెన్స్ దాడులు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడిన, అక్రమ నిల్వ వుంచిన సంబందిత యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఎస్. పి ఎమ్. స్నేహిత పేర్కొన్నారు. సోమవారం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఎస్.పిఎమ్. స్నేహిత ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లను వినియోగిస్తున్నారన్న సమాచారం మేరకు తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు పట్టణములో హోటల్ విజయ విహార్ రెస్టారెంట్ నందు తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో (06) ఆరు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించటమైనది.డోమెస్టిక్ (గృహ) సిలిండర్లను అక్రమముగా వినియోగిస్తున్నందున, సదరు (06) ఆరు సిలిండర్లను సి.ఎస్.డి, కొవ్వూరు వారు స్వాధినపర్చుకొని సంబందిత రెస్టారెంట్ యజమాని అంకోలు వీర వెంకట సత్య నారాయణపై చట్టం 1955 (సరఫరా & పంపిణీ నియంత్రణ) ఆర్డర్ 2000 క్రింద కేసులు నమోదు చేసియున్నారు. ఈ సందర్భముగా రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఎస్.పి ఎమ్. స్నేహిత మాట్లాడుతూ డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడిన, అక్రమ నిల్వ వుంచిన సంబందిత యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించియున్నారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారి మధుబాబు, నవీన్ కుమార్. లోవరాజు, కిషోర్, సి.ఎస్.డి.టి సునీత పాల్గొన్నారు.

అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది

రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ 2024వ సంవత్సరంను పకడ్బందీగా అమలు చేయడానికి తూర్పుగోదావరి జిల్లా ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సిహెచ్.లావణ్య సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 125 మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులకు లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి లైసెన్సులు జారీ చేసే ప్రక్రియ ఈనెల 31 తో ముగియనుందని,ఎవరైతే లైసెన్స్ పొందుతారో వారు ఖచ్చితంగా అన్ని నిబంధనలు పాటించాలన్నారు. ముఖ్యంగా మధ్యాన్ని ఎమ్మార్పీ రేట్లుకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మినట్లయితే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బెల్ట్ షాపులు నిర్వహణ కూడా చట్టరీత్యా నేరం ఈ చర్యలకు ఎవరు పాల్పడిన ఎక్సైజ్ చట్టం ప్రకారంగా కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాటుసారవిక్రయాలు ఎక్కడ జరిగిన తయారీ మరియు రవాణా చేసినా,కల్తీకల్లు,గంజాయి అమ్మకం,రవాణా, అక్రమనిల్వలు, ఇతరమత్తు పదార్థాల అమ్మకాలు, వినియోగము, నిల్వలు కలిగి ఉన్నా వారి పైన కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆఫీసు టోల్ ఫ్రీ నెంబర్‌కు 7093273981 ఫిర్యాదు చేయవచ్చునని, సమాచారము తెలిపిన వారి వివరాలు గోప్యముగా ఉంచడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారిసిహెచ్. లావణ్య ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఎమ్మెల్సీగా రాజశేఖర్ గెలుపు ఎమ్మెల్యే నెహ్రూ విజయంగా భావించండి

– కూటమి నాయకులకు పిలుపునిచ్చిన జ్యోతుల నవీన్ కుమార్

కిర్లంపూడి, మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కూటమి నాయకులను కోరిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్. సోమవారం నాడు కిర్లంపూడి మండలంలో గల రామచంద్రపురం, రాజుపాలెం, ముక్కొల్లు గ్రామాలలో కూటమి నాయకులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జ్యోతుల నవీన్. ఈ సమావేశంలో నాయకులతో,కార్యకర్తలతోనూ అయన ముచ్చటించారు.

నవీన్ చేతుల మీదుగా టిడిపి సభ్యత్వాలు పలువరికి అందించారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ బలపర్చడం జరిగిందని,జిల్లాలో అందరూ పెద్దలతో చర్చించి నెహ్రూ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

రాజశేఖర్ గెలుపు నెహ్రూ గెలుపేనని అందుకుగాను ప్రతి ఒక్కరు కష్టించి భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా రాజశేఖర్ గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని నాయకులకు నవీన్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న పెళ్ళికానుకపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కిర్లంపూడి మండలంలోని రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లాస్థాయి, నియోజవర్గ,మండల,గ్రామ స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

విధుల నిర్వహణలో ఉద్యోగులు క్రమశిక్షణతో నీతి నిజాయితీలతో పనిచేయాలి

– కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత

కొవ్వూరు, మేజర్ న్యూస్ : విధుల నిర్వహణలో ఉద్యోగులు క్రమశిక్షణతో నీతి నిజాయితీలతో పనిచేయాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత సోమవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ ఆఫ్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుష్మిత ఇంటిగ్రేటెడ్ ఆఫ్ వీక్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రాల నమోదు ప్రక్రియ పూర్తి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు వినికిడి యంత్రాల నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు ఉన్నటువంటి జిల్లా సత్వర చికిత్స కేంద్రము నందు రాష్ట్రీయ బాల స్వాస్య కార్యక్రమం మరియు దీన్ దయాళ్ శ్రావణ ఫౌండేషన్ సహకారం తో ఉచిత వినికిడి యంత్రాల నమోదు కార్యక్రమం జరుపబడింది. మొత్తంగా 116 మంది పెద్దలు 21 మంది 18 సంవత్సరాల లోపు పిల్లల స్క్రీనింగ్ పరీక్షలకు రావడం జరిగింది. అర్హులైన వారికి రాబోవు రోజుల్లో ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ చేయబడును. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు గారు , ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్య ప్రభ కోఆర్డినేటర్ డాక్టర్ హరిశ్చంద్ర, దీన్ దయాళ్ శ్రావణ ఫౌండేషన్ తరపునా స్టేట్ కన్సల్టెంట్ రవి తేజ, డాక్టర్ సౌజన్య, డాక్టర్ విశ్వనాథ్, ఆడియోలాజిస్ట్ సూర్యనారాయణ,మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐసిని నిర్వీర్యం చేసే కుట్రలను అడ్డుకోవాలి

– తణుకు బ్రాంచ్ వద్ద ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

– 28వ రోజుకు చేరిన నిరసనలు

పెరవలి,మేజర్న్యూస్ : ఎల్ఐసి సంస్థను నిర్వీర్యం చెయ్యటానికి ప్రైవేటు భీమా కంపెనీలు కు లాభం చెయ్యటానికి దశలు వారీగా కేంద్ర ప్రభుత్వం తన అజెండా అమలు చేస్తున్నది ఇది దీర్ఘకాలం పాటు మనం అప్రమత్తతఆందోళన లకు సిద్ధం కావలసిన సమయం వచ్చింది అని ఏజెంట్స్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి మాలె నాగబాబు అన్నారు. ఈ కుట్రలు కుతంత్రాలు పైఎల్ఐసి ఆలిండియా ఏజెంట్స్ యూనియన్ల నాయకత్వం స్పష్టమైన లోతైన అవగాహన కలిగి ఆందోళనకు సిద్ధమవుతుందని ఐఆర్డిఏ మరియు ఎల్ఐసి యాజమాన్యం అక్టోబర్ 1వ తేదీ నుండి తీసుకువచ్చిన ఏజెంట్ లు మరియు పాలసీదారులకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవోలకు వ్యతిరేకంగా అఖిల భారత స్థాయిలో అన్ని యూనియన్ల ఏజెంట్ల అందరూ ఉమ్మడిగా నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలో భాగంగా అక్టోబర్ 28 వ తేదీ సోమవారం తణుకు బ్రాంచ్ ఆవరణలో ఏజెంట్స్ అందరూ ఐక్యంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏజెంట్స్ యూనియన్ నాయకులు కే నాగబాబు, వైవి శ్రీనివాస్, సలాది ఉదయభాస్కర రావు, సత్తి పాండురంగారెడ్డి, టీవీకే రంగారెడ్డి లు మాట్లాడుతూ దేశానికి

వెన్నుముక గా నిలుస్తున్న ఎల్ఐసి సంస్థను నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్రలను 14 లక్షల పైగా ఉన్న ఏజెంట్లు అందరూ సంఘటితంగా తిప్పుకొట్టి సంస్థను కాపాడుకుంటామని అన్నారు. 1956 సంవత్సరం నుండి ఏజెంట్లకు ఇస్తున్న కమిషను ఒకే విధంగా ఉంటుందని అయితే అక్టోబర్ 1వ తేదీ నుండి దానిని ఏడు శాతం తగ్గించారని వేతన సవరణ ప్రకారం ఏజెంట్లకు ఇస్తున్న కమిషన్ను పెంచవలసి ఉండగా పెంచకపోగా తగ్గించటం ఏం న్యాయమని వారు ప్రశ్నించారు. ఇప్పటివరకు ఇస్తున్న లక్ష రూపాయల పాలసీలను రద్దుచేసి కనీస పాలసీ రెండు లక్షలగా పెంచారని 2 లక్షల పాలసీకి ఏడాదికి 13 వేల రూపాయలు చొప్పున గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఎలా కట్టుకోగలరని వారు ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ చేసుకునే వారి వయసు పరిమితి 55 సంవత్సరాల నుండి 50 సంవత్సరా లకు తగ్గించారని దీనివలన ఇన్సూరెన్స్ అవసరం ఉన్నవారికి ఇన్సూరెన్స్ పాలసీ అందని ద్రాక్షగా మిగులుతుందని వారు వాపోయారు. గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకుండా చేయడానికి ప్రైవేట్ కంపెనీల కుట్రగా భావిస్తున్నామని వారు అన్నారు. పాలసీదారులకు బోనస్ పెంచాలని పాలసీ ప్రీమియంలపై వేస్తున్న జిఎస్టి తగ్గించాలని పాలసీదారులు తీసుకుంటున్న లోన్లపై వడ్డీ తగ్గించాలన్నదే తమ పోరాటమని వారు అన్నారు.

కస్టమర్ కు బోనస్ రేట్లు పెంచాలని పెంచిన ప్రీమియం రేట్లు తగ్గించాలని తగ్గించిన కమిషన్ యధావిధిగా ఉంచాలని ఎల్ఐసి ఏజెంట్లు అందరూ దేశవ్యాప్తంగా యూనియన్లకు అతీతంగా పోరాడుతున్నారు. ఈపోరాటం పై యాజమాన్యం వైఖరిని బట్టి తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని వారు అన్నారు. "సేవ్ ఎల్ఐసి", "సేవ్ కస్టమర్", "సేవ్ ఏజెంట్", ఇదే మా నినాధమని మా నిరసన కార్యక్రమం అంతా శాంతియుతంగా చేసుకుంటామని తమకు అందరూ సహకరించాలని వారు కోరారు.

శ్రీ మరిడమ్మ అమ్మవారి అన్నదానానికి రూ.42వేలు విరాళం అందజేత

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానానికి తుని పట్టణ వాస్తవ్యులు సాయి మోటార్ ప్లాజా ఆథరైజ్డ్ బజాజ్ టూవీలర్స్ షోరూమ్, పెద్దాపురం షోరూమ్ అధినేత చెక్కా సతీష్ మరిడమ్మ అమ్మవారి అన్నదానానికి రూ.42 వేలు అందజేశారు. దీనికి ముందుగా వీరు మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ సూచనలతో వీరికి ఆలయ మర్యాదలతో ఆసాదులు, అర్చకులు, వేదపండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజప్ప

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం పెద్దాపురం-సామర్లకోట రోటరీ క్లబ్ నందు డిఎస్‌పి డి.శ్రీహరి రాజు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించి మాట్లాడుతూ విధుల నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని, సమాజ రక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. డిఎస్‌పి శ్రీహరిరాజు మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 వరకు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు, కాకినాడ జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని, రక్తదానం ప్రాణంతో సమానమని, కావున ప్రతీ ఒక్కరూ ఈ విషయం గుర్తించి కావున ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, కళాశాల విద్యార్థులు, ఆటోడ్రైవర్లు, తదితరులు ఈ శిబిరంలో రక్తదానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సిఐలు కృష్ణభగవాన్, వై.ఆర్.కె.శ్రీనివాస్, ఎస్సైలు మౌనిక, మురళీమోహన్, సతీష్, అడపా గరగారావు, పోలీస్ సిబ్బంది, రోటరీ క్లబ్ సభ్యులు, ప్రభత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుమీద పడకల ఉద్యమాలు అధికార కూటమికి తగునా!!

– పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు

కాకినాడ, మేజర్ న్యూస్ : సమస్య ఏదైనప్పటికీ రోడ్డును అడ్డాగా చేసుకుని ట్రాఫిక్ స్తంభింపచేయడం మంచి విధానం కాదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. అర్బన్ ఆర్‌డిఓ కార్యాలయం వద్ద కలెక్టరేట్ రోడ్ మీద పడకేసి ట్రాఫిక్ అడ్డగిస్తూ బైఠాయించిన అధికార ఎన్‌డిఎ కూటమి భాగస్వామ్యపక్ష శ్రేణుల నిరసన ప్రజాహిత అభిప్రాయాలకు వ్యతిరేకంగా వుందన్నారు. కారణాలు ఏమైనప్పటికీ అధికారకూటమి నాయకుల, శ్రేణుల నడుమ వున్న అంతర్యుద్దాలను పరిష్కారం చేసుకోకుండా ప్రభుత్వ కార్యాలయాల ముందు ప్రజల సమస్యగా హంగామా చేయడం హాస్యాస్ప దంగా వుందన్నారు. నగరంలో అనేక సమస్యలు తిష్ట వేసి వున్నాయని వాటి కోసం కూటమి రోడ్డెక్కితే మంచిదని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు. నగరంలో జరుగుతున్న ఘటనలకు కూటమి నేతలే బాధ్యులన్నారు. కూటమి రాష్ట్ర జిల్లా సమన్వయ కమిటీలో చర్చించుకుని పరిష్కరించుకోవాల్సిన విషయాలను రోడ్ మీద పడకలతో పంచాయతీ చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. గత గురువారం రైతు బజార్‌లో పోలీస్ రూల్స్‌కి వ్యతిరేకంగా కూటమి శ్రేణులు ధర్నా చేయించగా ఈరోజున ఆర్ఆర్ రోడ్‌లో పడకలతో బైఠాయింపు ఆందోళనలు చేయడం ఎవరి కోసం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. పాలకపక్షంలో చర్చించుకోవాలి లేదా కలెక్టరేట్ వద్ద అధికారికంగా ఇచ్చిన ప్రదేశంలో నిరసనలు చెపట్టడం ప్రజాహిత విధానమని పేర్కొన్నారు. సిటీ ఎమ్మెల్యే, రూరల్ ఎమ్మెల్యే, కాకినాడ ఎంపీ, స్థానిక ఎమ్మెల్సీ ప్రజాహిత సమస్యలకు బాధ్యత వహించాలన్నారు. కూటమి శ్రేణుల సమస్యలను రోడ్డు మీదకు తేవడం కూడదన్నారు.

పట్టభద్రులైన ప్రతి ఉద్యోగి ఓటు హక్కు నమోదు చేసుకోనేలా కృషి చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : శాసనమండలిలో పట్టభద్రుల ప్రతినిధిగా మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు పట్టభద్రులైన ప్రతి ఉద్యోగి ఓటు హక్కు నమోదు చేసుకోనేలా కృషి చేయాలని, జిల్లాలోని ప్రతి తాలూకా కేంద్రాలను ఎన్జీవో హోంలలో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు చేసుకొనుటకు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులుఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రతిఒక్కరూ బాధ్యతగా నమోదు కావాలని ఏపీఎన్జీజిఓ జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహనరావు కోరారు, ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని, ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఫిబ్రవరిలో ఉభయ గోదావరి జిల్లాలో జరగనున్న జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలలో మంచి అభ్యర్థిని ఎన్నుకునేందుకు డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఉద్యోగి వారి కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లింపు చేయడం హర్షణీయమన్నారు. ఉద్యోగుల పెండింగ్ బకాయిలను సాధ్యమైనంత త్వరలో చెల్లించాలని పీఆర్సీ కమీషన్ని నియమించాలని ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహనరావు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, సహ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరేళ్ల చంద్రరావు, పి.రాజుబాబు, కే.వి.ఎన్.వి.ప్రసాద్, పి.పాండురంగారావు, జిల్లా కోశాధికారి వై.పద్మ మీనాక్షి, కార్యనిర్వాహక కార్యదర్శి డి.డేవిడ్ ఎలియాజర్, సంయుక్త కార్యదర్శి ఎన్.ఎం.కే.జి.ప్రసాద్, ఎం.వెంకటేశ్వర రావు, ఎన్.వీరబాబు, బి.శ్రీనివాసరావు, మహిళ సంయుక్తా కార్యదర్శి వి.కమల,కాకినాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ, స్టేట్ కౌన్సిలర్ షేక్ అజీజ్, మహిళ విభాగం చైర్ పర్సన్ బి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 13 అర్జీలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలలో మూడు అర్జీలను వెంటనే పరిష్కరించినట్లు ఆర్డీఓ శ్రీరమణి తెలిపారు. మిగతా అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ ఎన్.వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, ఎబిసిడబ్లూఓ కార్యాలయ సిబ్బంది సతీష్, తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ మోహన్, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం ఎల్ఐసి ఆఫీస్ వద్ద ఏజెంట్ల ఆందోళన

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద ఎల్ ఐ సి ఏజెంట్లు సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. గత 16 రోజులుగా ఎల్ఐసి సంస్థ బాగు కోసం న్యాయమైన డిమాండ్లతో నిరసన తెలుపుతున్నారు. అయినప్పటికీ సంస్థ యాజమాన్యం స్పందించకపోవడంతో ఎల్ఐసి ఏజెంట్లు నిరసన శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. నిరసన శిబిరంలో ఎల్ఐసి ఏజెంట్లు సంఘం అధ్యక్షుడు కోరుకొండ నూకరాజు మాట్లాడుతూ గత 16 రోజులుగా అనేక విధాల నిరసన తెలుపుతున్న అధికారులు పట్టించుకోలేదన్నారు. ఎల్ఐసి కి మూల స్తంభాలుగా ఉన్న కస్టమర్ల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సంస్థ కస్టమర్లకు తగ్గించిన బోనస్ వెంటనే పెంచాలని, కస్టమర్లకు విధించిన జీఎస్టీని తొలగించాలని, గతంలో మాదిరిగానే ఎల్ఐసి వేల్యూ లక్ష రూపాయలకు తగ్గించాలని, కస్టమర్ వయసు 55 సంవత్సరాలకు పెంచాలని, ఎల్ఐసి ఏజెంట్ల కు తగ్గించిన కమిషన్ను పెంచాలని డిమాండ్ చేశారు. కస్టమర్ల సంఖ్య పెరిగినప్పుడే ఎల్ఐసి సంస్థకు మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొళ్ళ నాగేశ్వరరావు, సంఘం ఉపాధ్యక్షుడు టి పరదేశి రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి లక్ష్మణరావు, వెల్లంపల్లి సుబ్బారావు, పాండ్రంకి నూకరాజు, మాగంటి సూరిబాబు, రౌతు సహదేవుడు, గుసిడి నాగార్జున, గొర్రెల అర్జున్ నాయుడు, సూర్య ప్రకాష్, ఏజెంట్లు ఉన్నారు.

రాజవొమ్మంగి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సలోమిని సస్పెండ్

– ఐటిడిఏ పిఓ సింహాచలం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎల్ సలోమినిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు రంపచోడవరం ఐటిడిఏ పిఓ కట్ట సింహాచలం తెలిపారు. ఈ నెల 24న కళాశాలలో 1700 కేజీలు బియ్యం, 10 కేజీల చింతపండుఅక్రమంగా లెక్చరర్ల కోటర్ లో ప్రిన్సిపల్ సలోమిని దాసి ఉంచినట్లు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి విచారణలో వెల్లడైన విషయం పాఠకులకు విధితమే. అలానే బియ్యం అక్రమంగానిల్వ చేయడమే కాకుండావిద్యార్థులతో బియ్యం బస్తాలు మొయించినందుకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం ప్రాజెక్ట్ అధికారి వారి ఛాంబర్లో పిఓ మాట్లాడుతూ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో ఈనెల 24 న కళాశాలలో అక్రముగా నిల్వ చేసిన బియ్యం విషయం వెలుగులోకి వచ్చినందున దీనిపై గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతిని ప్రాథమిక విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగిందని, అలానేఈ నివేదిక ఆధారంగా, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకుకళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ బియ్యం అక్రమ నిల్వ ఉంచినందుకు ప్రిన్సిపాల్ కుసహకరించిన సిబ్బంది పై పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదికను 10 రోజులలోగా సమర్పించే విధంగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజు ను విచారణ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.. విచారణలో రుజువైతే బియ్యం అక్రమ నిల్వకు సహకరించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయన హెచ్చరించారు.

కొత్త విధానాలను నిలిపివేసి,
పాత విధానాలు అమలు చేసి వ్యవస్థను కాపాడాలి

– డివిజనల్ ఏజెంట్స్ కౌన్సిల్ అధ్యక్షులు మాధవరావు

కొవ్వూరు,మేజర్న్యూస్ : వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా యాజమాన్యం తీసుకువచ్చిన కొత్త విధానాలను నిలిపివేసి, పాత విధానాలు అమలు చేసి వ్యవస్థను కాపాడాలని రాజమండ్రి డివిజనల్ ఏజెంట్స్ కౌన్సిల్ అధ్యక్షులు మాధవరావు తెలిపారు. ఎల్ఐసి యాజమాన్యం తీసుకొచ్చిన నూతన విధానాన్ని నిలిపివేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా కార్యక్రమంలో భాగంగా సోమవారం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కొవ్వూరు ఎల్ఐసి కార్యాలయం వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి రాజమండ్రి డివిజనల్ ఏజెంట్ కౌన్సిల్ అధ్యక్షులు మాధవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసీదారులను ఇబ్బంది పెట్టే విధంగా ఎల్ఐసి యాజమాన్యం నూతన విధానం ఉందని వాటిని వెంటనే రద్దు పరచాలన్నారు, ప్రీమియం పెంపు, ప్రీమియంపై జీఎస్టీ అమలు, ప్రీమియందారులు వయోపరిమిత తగ్గించడం, క్లా బ్లాక్ నిబంధన లాంటి తదితర నిబంధనలు రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ కొవ్వూరు బ్రాంచ్ అధ్యక్షులు పి.ఎన్ కిషోర్, కార్యదర్శి ఆకన శ్రీనివాసు, ట్రెజరర్ పేపకాయల పోసేష్ కుమార్, ఇమ్మని శ్రీనివాస్, చలమాల శ్రీనివాస్, బివిఎస్ఎన్ ఆచార్యులు,భోగరాజు శేషుకుమార్ మరియు ఏజెంట్లు పాల్గొన్నారు.

ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదానం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని. పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని, చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చింతూరు ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా, సిఆర్పిఎఫ్ కమాండెంట్ పి.దివాకర్, వారి సిబ్బంది, డిగ్రీ కళాశాల విద్యార్థులు, రక్త దానాన్ని చేశారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో అత్యవసర అవసరాల కోసం, సేకరించిన రక్తాన్ని నిల్వ చేయనున్నారు. రక్తాన్ని సేకరించినట్టు, ప్రధాన వైద్య అధికారి కోటిరెడ్డి తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోటీలను నిర్వహించి వారి చేతులకు బహుమతులు అందజేశారు. చింతూరు సిఐ దుర్గాప్రసాద్, ఎస్సై రమేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్న మాణిక్యం, తాసిల్దార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలి

- సిపిఎం నాయకులు శేషుబాబ్జీ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని, అందరికి ఉచిత గ్యాస్ ఇవ్వాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవీటీకరణ అడ్డుకోవాలని సిపిఎం పెద్దాపురం మండల మహాసభలో సిపిఎం జిల్లా నేత శేషుబాబ్జీ డిమాండ్ చేశారు. సోమవారం పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం పెద్దాపురం మండల మహాసభ జరిగింది. ముందుగా సిపిఎం సీనియర్ నేత చల్లా విశ్వనాధం సిపిఎం పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం నేత కేదారి నాగు అధ్యక్షతన జరిగిన మహాసభలో ఇటీవల మరణించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఆర్.ఎస్., బుద్దదేవ్ భట్టాచర్య, కొడియరి బాలకృష్ణన్ తదితరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నేత శేషుబాబ్జీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ నీలపాల సూరిబాబు, సిపిఎం నేతలు ఎస్.శ్రీనివాస్, డి.క్రాంతికుమార్, గడిగట్ల సత్యనారాయణ, డి.కృష్ణ, అప్పన్న, మరిడయ్య, సుబ్బలక్ష్మి, రమేష్, సత్తిబాబు, నాగు, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ డిఇగా రామకృష్ణయ్య బాధ్యతలు స్వీకరణ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పంచాయతీరాజ్ శాఖ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పసుపులేటి రామకృష్ణయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాకినాడ పిఎయు నుండి సాధారణ బదిలీలలో భాగంగా పెద్దాపురం పంచాయతీరాజ్ డిఇగా రావడం జరిగింది. ఈ సందర్భంగా డిఇ రామకృష్ణయ్యను పి.ఆర్.జెఇ కె.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించి నవారిలో ఉన్నారు.

మెప్మా బజార్‌ను ప్రారంభించిన మున్సిపల్ కమీషనర్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ప్రారంభించారు.

మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన పలు ఉత్పత్తులు, తినుబండారాలు, వస్త్రాలు, అల్లిక వస్త్రాలు, వివిధ రకాల పచ్చళ్ళతో పాటు 30 రకాల స్టాల్స్‌ను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ప్రతీ నెల అర్బన్ మార్కెట్‌ను పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయడం జరుగుతుందని మెప్మా సిఎంఎం భ్రమరాంబ తెలిపారు.

ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకే ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఓలు శ్రీదేవి, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహన సేవలో కొలువుదీరిన స్వామివారు

అత్రేయపురం, మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఎనిమిదవ రోజు కల్కి అలంకరణతో అశ్వవాహన సేవలో స్వామివారు ఆసీనులై భక్తులకు అభయ ప్రదానం చేశారు. తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించి పులకించారు. పండితులు కండవల్లి రాజేశ్వర వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, అష్టకళశారాధన, మహాస్నపనము,తోమాలసేవ, ప్రధాన హోమములు, దుష్టగ్రహ దోష నివారణార్థం మహా సుదర్శన హోమము, దిగ్ దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, ఉదయం శ్రీవారు ఉభయ దేవేరులతో కల్పవృక్ష వాహనసేవ, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హోమములు, విశేషార్చన, దిగ్దేవతాబలిహరణ,నీరాజన మంత్ర పుష్పములు,తీర్థప్రసాదవితరణ, చూర్ణోత్సవము,రాత్రికల్కి అలంకరణతో అశ్వవాహన సేవ, మొదలగు కార్యక్రమములు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, రామ్ బద్రిరాజు, లొల్ల సర్పంచ్ కాయలు జగన్నాథం పట్టువస్త్రాలను అందించారు.

కల్ప వృక్ష వాహనంపై శ్రీవారు..

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు కను రమణీయంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 8వ రోజు సోమవారం ఉదయం నిర్వహించిన కల్పవృక్ష వాహన సేవ అత్యంత వేడుకగా జరిగింది. స్వామివారు అభయ హస్తం ప్రసాదించారు. దీంతో పరిసరాలన్నీ గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించాయి. తొలుతగా తోమాల సేవ, ప్రధాన హోమం, చూర్ణోత్సవము తదితర కార్యక్రమాలను పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కను రమణీయంగా నిర్వహించారు. రాత్రి శ్రీవారు అశ్వ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగుతూ అభయ ప్రదానం చేశారు. కరీంనగర్‌కు చెందిన తీన్మార్ కళాకారులు ప్రదర్శించిన వాయిద్యం అందరిని అలరించింది.

కాకినాడ జిల్లాలో 386 మంది రక్తదానం

కాకినాడ, మేజర్‌న్యూస్ : 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినము' కార్యక్రమాలలో భాగంగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా 3 పట్టణాలలో అనగా కాకినాడ, పెద్దాపురం మరియు తుని పట్టణాలలో ఈరోజు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.

రక్తదానం చేయడమంటే మరో వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించడమేనని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. కాకినాడ నుండి 156 మంది, పెద్దాపురం నుండి 201 మంది, తుని నుండి 29 మంది రక్తదానం చేశారు. కాకినాడలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తోపాటు జిల్లా అదనపు ఎస్పీ ఎం.జె.వి.భాస్కర రావు, అదనపు ఎస్పీ ఎఆర్ ఎస్.శ్రీనివాస్, డిఎస్పీ ఎఆర్ చంద్రశేఖర్, కాకినాడ ఎస్‌డిపివో రఘువీర్ విష్ణు, పట్టణ ఇన్స్పెక్టర్లు, జిజిహెచ్, రోటరీ, యువసేన బ్లడ్ బ్యాంకుల వైద్య బృందాలు పాల్గొన్నారు.

పెద్దాపురంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు, జగ్గంపేట, పెద్దాపురం, సామర్లకోట, ప్రత్తిపాడు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. తునిలో జరిగిన రక్తదాన శిబిరంలో తుని టౌన్ సిఐ, రూరల్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా తెలుగుదేశం

– సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కటకంశెట్టి

కాకినాడరూరల్,మేజర్‌న్యూస్ : కాకినాడ రూరల్ కొవ్వాడ గ్రామంలో లక్ష్మీ గణపతి ఆలయం వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట సత్య ప్రభాకర్ (బాబి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షతో శాశ్వత సభ్యత్వం తీసుకున్న కార్యకర్తతో పాటు ప్రతి తెలుగుదేశం కుటుంబానికి భద్రత ప్రమాద బీమాని 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు దేశంలో ఏ పార్టీ కార్యకర్తలకు లేని సువర్ణవకాశం తెలుగుదేశం కార్యకర్తలకు కల్పించిందని ఆయన అన్నారు. కాకినాడ రూరల్ మండలాధ్యక్షుడు రాందేవు సీతయ్య దొర, ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు కొల్లా బత్తు అప్పారావు, మట్ట ప్రకాష్ గౌడ్, కౌజు నెహ్రూ, బచ్చల కామేష్, మొద్దు శ్రీనివాసరావు, ఏటుకూరి నాగమణి, దేంగేటి వెంకటరమణ, మరల, నరేష్ కుమార్, పసల సురేష్, రాయుడు రమణ, దామెర భవన్ నారాయణ , సత్యనారాయణ, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఐసి పాలసీలో తీసుకొచ్చిన మార్పులు వెంటనే ఉపసంహరించుకోవాలి

అమలాపురం, మేజర్ న్యూస్ : ఎల్ఐసి పాలసీలో అనేక రకాల మార్పుల వలన జీవిత బీమా సంస్థ పాలసీదారులకు ఏజెంట్లకు ఇబ్బందికర సమస్యలు ఉత్పన్నమయ్యాయని వెంటనే పాలసీదారులకు ఇబ్బందికరమైన మార్పులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎల్ఐసి యూనియన్ ప్రెసిడెంట్ సుదరనీడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం అమలాపురం ఎల్ఐసి కార్యాలయం వద్ద కోనసీమ జిల్లాలో ఉన్న ఏజెంట్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంచి పేరున్న జీవిత బీమా సంస్థ యొక్క పాలసీలకు ఏజెంట్లుగా కొత్త విధానం వలన ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ పాలసీలు ఉండవని దీనివలన వ్యవసాయదారులకు చిన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని ప్రస్తుతం ఆ పాలసీని రెండు లక్షలకు పెంచారని దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు భారంగా మారింది అన్నారు. లక్ష రూపాయలు పాలసీ గ్రామీణ ప్రాంతంలో సులభతరంగా ఉండేదని, ఇప్పుడు పెంచడం వలన ఇబ్బందులు ఏర్పడే సమస్యలు ఉత్పనవుతున్నాయన్నారు. పాలసీదారుల ప్రీమియంపై జీఎస్టీని రద్దు చేసి పాలసీదారులకు బోనస్ రేటు పెంచాలన్నారు. ఏజెంట్లకు తగ్గించిన కమిషన్ పెంచి యధావిధిగా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వం డిమాండ్ చేశారు. 1950వ సంవత్సరంలో ఇచ్చిన కమిషన్ రేట్ పెంచాలన్నారు. తగ్గించిన పాలసీదారులు వయసు 50 సంవత్సరాలు నుండి 55 సంవత్సరాలు పెంచాలని లక్ష రూపాయలు పాలసీ కొనసాగించాలని క్లెమ్స్పైడ్ ఆఫ్ కమిషన్ను తీసివేయాలని ఏజెంట్ పై గ్రేడ్ రిక్వెస్టింగ్ ఉండాలని పాలసీదారులకు బాండ్స్ రేట్ పెంచాలని తదితర డిమాండ్లతో పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారిచ్చిన పిలుపుమేరకు గత 15 రోజులుగా అన్ని ఎల్ఐసి కార్యాలయం వద్ద నిరసనలు తెలుపుతున్నామని, సోమవారం దేశవ్యాప్తంగా ఉన్న 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. దీనిపై ఐఆర్డీఏ వారు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకునే ఏజెంట్ యొక్క వృత్తిపై పడిన భారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంతవరకు ఉన్న ఎల్ఐసి ఆఫ్ ఇండియా సంస్థ యొక్క పేరు ప్రఖ్యాతులను పాడు చేసే విధంగా పై సంస్కరణలు ఉన్నాయని వెంటనే గవర్నమెంట్ వాటిని రద్దు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నవంబర్2 రాజమహేంద్రవరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాదిగ ఉప కులాల సదస్సు

– మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : రాజమహేంద్రవరంలో నవంబర్ 2న జరిగే ఉమ్మడి జిల్లాల మాదిగ ఉప కులాల సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎంఆర్ పిస్ వ్యవస్థ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రావడం జరుగుతుందని ఎంఆర్ పిస్ జిల్లా అధ్యక్షులు అనంతరపు రాజు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులువల్లూరి సత్తిబాబు పేర్కొన్నారు. సోమవారం కాకినాడలో జరిగిన విస్తృ స్థాయి సమావేశం వారు మాట్లాడారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్ట్ పార్టీతోపాటు వివిధ రాజకీయ పార్టీలున్న మాదిగ, ఉపకులాలు ఈ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయమని వారు పేర్కొన్నారు. కృష్ణ మాదిగ జిల్లాల పర్యటనలో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఆయన పర్యటించడం జరుగుతుందన్నారు. ఆయన పర్యటనలో విజయవంతం చేసేందుకు కృషి చేయాల న్నారు.కూటమి ప్రభుత్వం వర్గీకరణ అనుకూలంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె నూకరాజు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకటరమణ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు మిరియాల వీరబాబు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఎం. వెంకట్రావు మాదిగ,ఎంఎస్ పి సీనియర్ నాయకులు దేవిడ్ రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆరుగొల్లు పండు మాదిగ, రాజు మాదిగ , కృష్ణ మాదిగ, రవికుమార్ మాదిగ, చిన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బాలమందిరం చిల్డ్రన్ లైబ్రరీకి బాలసాహిత్యం గ్రంథాలు బహూకరించిన ఆర్.సుబ్బరాజు

– బాలమందిరం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ కవి అంగర గోపాలకృష్ణ



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : మాధవ పట్నం గ్రామం, జమున నగర్ లోని శ్రీమతి అంగర లక్ష్మీ కాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల మందిరం పిల్లల గ్రంథాలయానికి ఆర్.ఎస్.ఆర్.ఇన్‌ఫ్రా వర్క్స్ (ఇండియా) ప్రై.లిమిటెడ్ అధినేత రంకిరెడ్డి సుబ్బరాజు సోమవారం బాలసాహిత్యం పుస్తకాలు బహూకరించినట్లు బాలమందిరం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ కవి అంగర గోపాలకృష్ణ తెలిపారు. సికింద్రాబాద్‌కు చెందిన మంచి పుస్తకం పబ్లిషర్స్‌కు సంబంధించి 175 బాలసాహిత్యం గ్రంథాలు కొనుగోలు చేసి, బాల మందిరం లైబ్రరీకి అందజేశారన్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పుస్తకాలు సులభశైలి విద్యార్థులకు సులభగ్రాహ్యంగా వున్న ఈ పుస్తకాలు కథలు, పాటలు, పద్యాలు, చక్కని బొమ్మలతో ఆకర్షణీయంగా ఉన్నాయని, ఈ పుస్తకాలు బాలలను ఎంతగానో అలరిస్తాయనటంలో సందేహం లేదని ఆయన తెలిపారు. విద్యాభిమాని, పుస్తక ప్రియులు రంకిరెడ్డి సుబ్బరాజుకి బాలమందిరం, విద్యార్థుల తల్లిదండ్రులు తరపున అంగర గోపాలకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

సత్పలితాలు ఇస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోర్ట్ ట్రైల్ మీద స్వీయ పర్యవేక్షణ

పిఠాపురం, మేజర్ న్యూస్ : 02.04.2024 వ తేదీ అర్ధరాత్రి సుమారు గం.2:45 ని.ల సమయంలో పిఠాపురం పట్టణం చర్చి సెంటర్ సమీపంలో ఉన్న డిసిసి బ్యాంక్ ఏటిఎం పగులగొట్టి అందులో నుంచి రూ.1100/– లు దొంగిలించినట్టు డిసిసి బ్యాంక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదుపై పిఠాపురం టౌన్ ఎస్సై పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ క్రైం నెం : 76/2024 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టేనారు.

దర్యాప్తులో భాగంగా ది. 02.04.2024 వ తేదీ ముద్దాయి అయిన పెనుబోతుల సూరిబాబు, తండ్రి నూకరాజు, కాకినాడ ప్రస్తుతం నివాసం చెరుకుల కాలవ, పిఠాపురం పట్టణం అనువానిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం అయినది. తదుపరి దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీటు దాఖలు చేయడమైనది. తదుపరి విజయవంతమైన ట్రైల్ పూర్తయ్యేలాగా పిఠాపురం సిఐ , జి. శ్రీనివాసు మరియు ఎస్సై మనికుమార్, పిఠాపురం జేఎఫ్‌సిఎం కోర్ట్ కానిస్టేబుల్ షేక్ కరెం శ్రద్ధ తీసుకోవడంతో దాని ఫలితంగా ఈ రోజు అనగా ది. 28.10.2024 వ తేదీన సదరు కేసులో ముద్దాయి అయిన పెనుబోతుల సూరిబాబు, తండ్రి నూకరాజు అనువానికి జేఎఫ్‌సిఎం కోర్టు, పిఠాపురం, కాకినాడ జిల్లా జడ్జి కుమారి ఎమ్. విజయ రామేశ్వరి 4 సం.ల 1 వారం రోజులు జైలు శిక్ష మరియు 1000/– జరిమానా విదించినారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల లీల నాగ రోజా గట్టిగా తమ వాధనలను వినిపించారు.

30న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (స్కిల్ హబ్),ఏలూరు జిల్లా బుట్టాయగూడెం, నందు ఈ నెల 30వ తేదీ బుధవారం జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఇంచార్జి వాడపల్లి కిషోర్ తెలిపారు. సుమారు 180 మంది నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగు తుందని, ఈ జాబ్ మేళాకు 10వ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18–30సం.లు వారు అర్హులని తెలిపారు.వివరాలకు 9182342688, ఈజాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా,సర్టిఫికెట్స్ నకలతో ఆయన తెలిపారు.

ఖరీఫ్ సీజన్ ఉత్తమ రైతులకు ఘన సన్మానం

ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : ఖరీఫ్ సీజన్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించిన ఉత్తమ రైతులను ఏలేశ్వరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో జిఏపి పొలంబడి క్షేత్ర దినోత్సవం మండల వ్యవసాయ శాఖ సోమవారం నిర్వహించారు.ఖరీఫ్ 2024 పంట కాలంలో 14 వారాలపాటు రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, చివరి వారం క్షేత్ర దినోత్సవంలో పంట కోత ప్రయోగం చేసి దిగుబడి వివరాలను గూర్చి మండల విద్యాశాఖ అధికారిని బిజ్యోతి రైతులకు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పెట్టుబడులు తగ్గడం ద్వారా రైతుకు నికరంగా 10,000/– లాభం వచ్చింది అని క్షేత్రస్థాయి పరిశీలనలో రైతులకు వివరించారు. తొలుత పొలంబడి క్షేత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి పొలంబడి నందు ఇప్పటివరకు చేసిన కార్యక్రమాల గూర్చి రైతులకు తెలిపారు. తదుపరి పొలంబడి కొలాబరేటర్ గోగుల లక్ష్మీనారాయణ తాను నేర్చుకున్న సాంకేతిక విజ్ఞానాన్ని గూర్చి ఇతర రైతులతో అనుభవాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై ఉన్న ఆశక్తి గూర్చి వివరిస్తూ ఈ పొలంబడి కార్యక్రమం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత చేరువ చేసినందుకు వ్యవసాయ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దాపురం డిడిఏ, ఎఫ్‌టిసి మాట్లాడుతూ పొలంబడి నందు సూచనలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పొలంబడిలో ఉత్తమ రైతులకు ఎంపీపీ ఉత్తమ రైతులను సన్మానించారు. సన్మాన గ్రహీతలు గోగుల లక్ష్మీనారాయణ, సంగన ప్రభూజీ, చిలకమర్తి ఆదినారాయణ, అడ్డాల త్రిమూర్తులు, రంధి లక్ష్మయ్య, అల్లం బ్రహ్మం తదితర రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిడిఎ జిల్లా వనరుల కేంద్రం బి.హరి , ఏడిఏ వైవి .గంగాధర్ , ఎఫ్‌టిసిఏఓ డి.సంజీవ్ కుమార్ , గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు , వైస్ ఎంపీపీ సాదే లోవరాజు, గ్రామ నాయకులు ధనేకుల వీరభద్రరావు , బచ్చలశివ,శాగి వెంకటరమణ , వెలుగూరి హరేరామ , కొల్లా శ్రీను,గ్రామ పెద్దలు, వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ గృహాలకు డైట్ చార్జీలు విడుదల

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ బిసి సంక్షేమ గృహాలకు డైట్ చార్జీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రెండు విడతలలో బడ్జెట్ విడుదల చేసిందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఆర్ వి నాగరాణి తెలిపారు. సదరు మొత్తాన్ని వెండర్స్ యొక్క ఖాతాల్లో జమ చేయుట జరిగిందన్నారు. ప్రస్తుత క్వార్టర్‌కు సంబంధించి డైట్ బిల్లులను సంబంధిత డ్రాయింగ్ అధికారుల ద్వారా అప్లోడ్ చేశామన్నారు .ప్రభుత్వం నుండి సదరు నిధులు కూడా మంజూరైన వెంటనే వెండర్స్ ఖాతాల్లో జమ చేయబడతా యన్నారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో డైట్ బిల్లుల సమస్య ఏమీ లేదని ఆమె స్పష్టం చేశారు.

పోలీస్ అమరవీరుల దినోత్సవం – రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సర్పవరం,మేజర్‌న్యూస్ : పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో సోమవారం రక్తదానం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఎస్పీ మురళీకృష్ణ ప్రారంభించారు. వైయన్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 40 మంది రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కనకారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఆపదలో ఉన్న ఎంతోమందికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారన్నారు.

.ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం చేయటం ద్వారా వ్యక్తి ఆరోగ్యంగా ఉంటారని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ యాదగిరి రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు.పట్టణఎస్ఐలు ముత్యాల రావు, జయలక్ష్మి, ఎన్ఎస్ఎస్పిఓ యస్ యాకోబు, సునీల్తదితరులు పాల్గొన్నారు.